కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు

కేసీఆర్‌తో లవకుమార్

అచ్చంపేట టౌన్, ఫిబ్రవరి 18: తెలంగాణా తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారని స్టేట్ పవర్ ఎంప్లాయిస్ యూనియన్-1535 ఉపాధ్యక్షుడు సుంకరి లవకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ తరపున పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి యూనియన్ అభివృద్ధిపై చర్చించినట్లు తెలిపారు.

నిఘా నేత్రాలతో నేరాలు అదుపు

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

● ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

చారకొండ, ఫిబ్రవరి 18: నిఘా నేత్రాలతో జరుగుతున్న నేరాలను అదుపులో ఉంటాయని, ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అన్నారు. మంగళవారం మండలంలోని ఎస్సై శంషోద్దీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐలు విష్ణువర్ధన్‌రెడ్డి, నాగార్జునతో కలిసి ఎస్పీ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఏదైనా గొడవలు, చోరీలు జరిగినా వాటిని గుర్తించేందుకు సీసీ కెమెరా ఎంతో దోహదపడుతుందన్నారు. ప్రస్తుతం సైబర్ మోసాలు విపరీతంగా పెరిగిపోతున్నాయని, సైబర్ నేరాల ఉచ్చులో పడ్డొదని అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. గ్రామాల్లో చిన్నచిన్న సమస్యలకు ఘర్షణలు చేసుకోవద్దని, శాంతి భద్రత పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో దాతల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని చెప్పారు. అనంతరం జూపల్లిలో ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. కల్వకుర్తి, వెల్దండ, ఊర్కొండ ఎస్సైలు మాధవరెడ్డి, కురుమూర్తి, కృష్ణదేవ, మాజీ జెడ్పీటీసీ వెంకట్‌గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాల్‌రాం గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

అపరిచిత వ్యక్తులపై అప్రమత్తంగా ఉండాలి

● ఏఎస్పీ రామేశ్వర్

నాగర్‌కర్నూల్ రూరల్, ఫిబ్రవరి 18: అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఏఎస్పీ రామేశ్వర్ అన్నారు. మంగళవారం మండల తూడుకుర్తిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ మేరకు.. వారు మాట్లాడుతూ.. సామాజిక అంశాలపై చర్చించేలా ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించాలని, మొబైల్ వాడకంతో వచ్చే సమస్యలను తెలియజేయాలన్నారు. అలాగే వేధింపులకు గురైనప్పుడు షీటీంని సంప్రదించి ఫిర్యాదు చేస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచి ఆకతాయిలు ఆట కట్టించి సమస్యను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో షీటీం బృందం వెంకటయ్య, స్కూల్ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ అంజయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణాపై పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సంస్థ సిబ్బంది

ఉప్పునుంతల, ఫిబ్రవరి 18: మానవ అక్రమ రవాణా నివారణపై అవగాహనలో భాగంగా మంగళవారం తాసీల్దార్ కార్యాలయం వద్ద ఉమెన్‌సేఫ్టీ వింగ్ అండ్ లేబర్ ఇండియా స్వచ్ఛంద సంస్థ రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తాసీల్దార్ ప్రమీల మాట్లాడుతూ.. వెట్టి చాకిరి, ఇతర పనులకోసం మనుషులను ఉపయోగిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ సుజాత, నేషనల్ ఆదివాసి సాలిడారిటీ కౌన్సిల్ లీగల్ అడ్వైజర్ విజయరాజు, పీపుల్స్ యూనియన్ ఫర్ లిబర్టీ అండ్ జస్టిస్ వైస్ ప్రెసిడెంట్ భూపతి, ఎఫ్ఎన్‌డీ సంస్థ ప్రతినిధులు మహేశ్, వెంకట్‌రాజు, మహేశ్, జయప్రకాష్, అంజి పాల్గొన్నారు.

రక్తకణాలు దానం చేసిన యువకుడు

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 18: జిల్లాలోని ప్రభుత్వ దవాఖానలో రక్తకణాలు లేక ఇబ్బంది పడుతున్న వ్యక్తికి జిల్లా కేంద్రానికి చెందిన యువకుడు వెంకటేశ్ రక్తకణాలను దానం చేసి ప్రాణాపాయ స్థితి నుంచి వ్యక్తిని కాపాడారు. పెద్దకొత్తపల్లి మండలం పెద్ద కార్పాముల గ్రామానికి చెందిన భానుప్రకాశ్ అనారోగ్యంతో మంగళూరం జిల్లా దవాఖానలో చికిత్సని విత్తం చేరాడు. డాక్టర్లు భానుప్రకాష్‌ను పరిశీలించిన అనంతరం వెంటనే రక్తకణాలను ఎక్కించాలని చెప్పడంతో భానుప్రకాశ్ తల్లిదండ్రులు దిక్కుతోచని స్థితిలో ఉండడంతో, విషయం తెలుసుకున్న యువశక్తి ఫౌండేషన్ సభ్యులు రక్తకణాలను దానం చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్‌ను ఫౌండేషన్ అధ్యక్షుడు మహేందర్‌ను అభినందించారు.

మున్సిపల్ సిబ్బందికి వైద్య పరీక్షలు

కల్వకుర్తి, ఫిబ్రవరి 18: కల్వకుర్తి మున్సిపల్ సమావేశ మందిరంలో మంగళూరం మున్సిపల్ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన మందులు పంపిణీ చేశారు.ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సి జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ షేక్ మహమూద్, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ భీమానాయక్, దవాఖాన సిబ్బంది, ఎన్వీరా మెంట్ ఇంజనీర్ శివ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★ I, MOHAMMED MUKTHAR S/o MOHAMMED ABDUL SATTAR, Passport No: N 7985480.R/o: 4-2-98/1, Ramaiah Bowli, Mahabub Nagar - 509001, Changed my name as MOHAMMED MUQTAR.
NT-MBNR

CHANGE OF NAME
★ I, MOHAMMED MUQTAR QUADRI S/o MOHAMMED ABDUL SATTAR, R/o:4-2-98/1, Ramaiah Bowli, Mahabub Nagar - 509001, Changed my name as MOHAMMED MUQTAR.
NT-MBNR

CHANGE OF NAME
★ I, RAFEEQ SULTANA W/o MOHAMMED ABDUL HALEEM, R/o:1-8-159/2, T.D.Gutta, Fire Station, Mahabub Nagar - 509001, Changed my name as RAFEEQ UNNISA BEGUM.
NT-MBNR

CHANGE OF NAME
★ I, KHAJA ATHARUDDIN S/o MOHAMMAD KHAJA TAHER NIZAMUDDIN, R/o:1-53/2, Bijinapally Mandal, Nagarkurnool - 509203, Changed my name as MOHAMMAD KHAJA ATHARUDDIN.
NT-MBNR

CHANGE OF NAME
★ I, MOHAMMED SHOAIB RASHEED NATHANI S/o ABDUL RASHEED NATHANI, R/o: 1-6-61/C/11, Back Side Of Collector Office, Subash Nagar, Mahabub Nagar - 509001, Changed my name as MOHAMMED SHOAIB ABDUL RASHEED NATHANI.
NT-MBNR

కావలెను
★ మహబూబ్‌నగర్‌లో ప్రముఖ సోలార్ కంపెనీలో పనిచేయుటకు ITI ఫిట్టర్, ఎలక్ట్రీషియన్ చేసిన వారు కావలెను. సం॥పు॥ 8686166354, 7842520780.
NT-MBNR

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

రైతు దీక్షకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

తాడూరు నుంచి రైతు దీక్షకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

నాగర్‌కర్నూల్ రూరల్, ఫిబ్రవరి 18: ఆమనగల్ మండలంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేపట్టిన రైతు దీక్షకు జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతు సంఘాల నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. తిమ్మాజిపేట, బిజినేపల్లి, నాగర్‌కర్నూల్ మండలాల నుంచి భారీ కాన్వాయ్‌లో తరలివెళ్లారు.

కల్వకుర్తినుంచి..

కల్వకుర్తి రూరల్, ఫిబ్రవరి18: రైతు దీక్షకు మండలంలోని ఆయా గ్రామాలనుంచి బీఆర్ఎస్ నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన ఉంటామని చెప్పి నమ్మించి మోసం చేసిందన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో కలిసి తాము రైతుల పక్షాన ఉద్యమిస్తామన్నారు. ఆయా గ్రామాల నాయకులు తదితరులు ఉన్నారు.

వెల్దండ మండలం నుంచి..

వెల్దండ మండలంలోని అన్ని గ్రామాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు సభకు వాహనాల్లో తరలివెళ్లారు. మాజీ ఎంపీపీ పుట్టారాం రెడ్డి, వెంకటయ్యగౌడ్, అనిల్‌కుమార్, మధుసూదన్‌రెడ్డి, ఆనంద్, చంద్రమోహన్‌రెడ్డి, శేఖర్, దేవేందర్, ఎంఎస్ గౌడ్ నిరంజన్ ఉన్నారు.

ధూంధాంగా ర్యాలీ

ఆమనగల్ పట్టణంలో నిర్వహించిన రైతు దీక్ష సభ విజయవంతమైంది. కల్వకుర్తి నియోజకవర్గ నలుమూలల నుంచి రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు వేలాదిగా తరలివచ్చారు. ర్యాలీలో వేలాదిగా యువత, రైతులు పాల్గొని ధూంధాంగా డ్యాన్స్ చేశారు. డప్పుల మోతతో ఆమనగల్లు దద్దరిల్లింది.

బిజినేపల్లినుంచి..

బిజినేపల్లి, ఫిబ్రవరి 18: మండలంలోని ఆయా గ్రామాల నుంచి బీఆర్ఎస్ నేతలు రైతు ధర్నాకు వాహనాలపై తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణయ్య, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, మాజీ మండల రైతు సమితి అధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి, పులెందర్‌రెడ్డి, శేఖర్ రెడ్డి అశోక్, రాజేశ్, శ్రీనివాస్, రాజేందర్ రెడ్డిఉన్నారు.

తిమ్మాజిపేట మండలం నుంచి

తిమ్మాజిపేట, ఫిబ్రవరి 18: మండలంలోని అన్నిగ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు వాహనాల్లో తరలి వెళ్లారు. మండలంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద కొద్దిసేపు రైతులకు మద్దతుగా ధర్నా చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్, మాజీ ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి, మాజీ మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు వేణుగోపాల్‌గౌడ్, విండో వైస్ చైర్మన్ రాందేవ్‌రెడ్డి ఉన్నారు.

తాడూరు నుంచి..

తాడూరు, ఫిబ్రవరి 18: మండలంలోని అన్నిగ్రామాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు కేటీఆర్ నిర్వహించిన రైతు దీక్షకు మద్దతుగా బయల్దేరి వెళ్లారు. తరలివెళ్లిన వారిలో నాయకులు మధుసూదన్‌రెడ్డి, సమ్మయ్య, రమణ, తిరుపతిరెడ్డి, రమేశ్‌రెడ్డి, పర్వతాలు, మశన్న, అనిల్‌రెడ్డి, రాజుగౌడ్, జలీల్ తదితరులు ఉన్నారు.

చారకొండ నుంచి..

చార కొండ, ఫిబ్రవరి 18: మండలంలోని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్ ఆధ్వర్యంలో అన్ని గ్రామాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లారు. వెళ్లిన వారిలో మాజీ సింగిల్ విండో చైర్మన్ గజ్జెయాదయ్య గౌడ్, నాయకులు కమలాకర్‌రావు, సలీం, రమేశ్, రామకృష్ణ, ఆంజనేయులు, రాంలాల్, సరిరాం, కొండల్, శ్రీశైలం, సంపత్ ఉన్నారు.

ఊర్కొండ మండలం నుంచి..

ఊర్కొండ, ఫిబ్రవరి18: మండల పరిధిలోని ఆయా గ్రామాలనుంచి భారీ ఎత్తున బీఆర్ఎస్ శ్రేణులు తరలి వెళ్లారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు వీరారెడ్డి ఆధ్వర్యంలో తరలి వెళ్లారు.

వెల్దండ మండలం మర్రిగుంత తండా నుంచి..

ప్లకార్డులతో కాంగ్రెస్‌పై నిరసన తెలుపుతున్న గిరిజనులు

ర్యాలీలో డప్పుల మోత

నేడు ప్రముఖ సినీ దర్శకుడు నాగ్ అశ్విన్ రాక

తాడూరు, ఫిబ్రవరి 18: ప్రముఖ సినీ దర్శకుడు నాగ్ అశ్విన్ బుధవారం తన సొంత ఊరైన తాడూరు మండలంలోని ఐతోల్ గ్రామానికి రానున్నారు. ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని గ్రామస్తుల ఆధ్వర్యంలో విగ్రహా ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరవుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. నాగ్ అశ్విన్‌తోపాటు స్థానిక ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి, ఎస్పీ హాజరు కానున్నారు.

మాయవతిపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

కొల్లాపూర్ రూరల్, ఫిబ్రవరి 18: మాజీ సీఎం మాయవతిపై ఉదిత్‌రాజ్ అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు వెంటనే అరెస్టు చేయాలని బీఎస్పీ అసెంబ్లీ అధ్యక్షుడు కుర్మయ్య డిమాండ్ చేశారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ.. అనుచిత వ్యాఖ్యలు చేసిన ఉదిత్‌రాజ్‌ని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో వచ్చిన తర్వాత దేశంలో దళితులపై దాడులు అధికమైందన్నారు.

కేసు నమోదు

బల్మూరు, ఫిబ్రవరి 18 : గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తికి గాయాలై కేసున మెలైన ఘటన మండలంలో చోటుచేసుకున్నది. ఎస్సై రమాదేవి వివరాలు ప్రకారం.. ఆదివారం ఉదయం బుచ్చన్న రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా గుర్తు తెలియని ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు, కుటుంబసభ్యులు వెంటనే అచ్చంపేట దవాఖానకు తీసుకెళ్లారు. లక్ష్మీదేవమ్మ ఫిర్యాదు మేరకు మంగళూరం కేసున మోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

చెంచులకు రగ్గుల పంపిణీ

లింగాల, ఫిబ్రవరి 18: నల్లమల అటవీ ప్రాంతంలోని ఎర్రపెంటలో మంగళూరం హైదరాబాద్‌కు చెందిన ఆశలత 30 మంది చెంచు కుటుంబాలకు రగ్గులు పంపిణీ చేశారు. అచ్చంపేటకు చెందిన వారు ఉపాధి కూలీకు రగ్గులు పంపిణీ చేశారు.

ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 18: జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు మంగళూరం ప్రారంభమయ్యాయి. గతంలో నిర్వహించిన ప్రాక్టికల్ పరీక్షలకు గైర్హాజరైన విద్యార్థులకు మరో సారి అవకాశం కల్పించినట్లు ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల యాజమాన్యం విద్యార్థులకు ఈ విషయం తెలియపరిచి గతంలో హాజరు కానీ విద్యార్థులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని కళాశాలల్లో నోటీస్ బోర్డు ఏర్పాటు చేసి ప్రాక్టికల్ సమాచారం పెట్టాలని సూచించారు.

ముదిరాజ్‌ల భూమి పక్షపాత్రిక ఆవిష్కరణ

నాగర్‌కర్నూల్ రూరల్, ఫిబ్రవరి 18: జిల్లా కేంద్రంలోని పంచాయతీరాజ్ భవనం వద్ద ముదిరాజ్‌ల భూమి పక్షపాత్రికను మత్స్యకారుల రాష్ట్ర నాయకులు భయ్యా వెంకటస్వామి, డీఎఫ్‌సీఎస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ తుమ్మల అల్లాజీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మత్స్యపారిశ్రామిక సహకార సంఘాల సమస్యలను పత్రిక ద్వారా పరిష్కరించే అవకాశం ఉంటుందని, సమస్యలను ప్రజల దృష్టికి తీసుకెళ్లి జాతికి జరుగుతున్న అన్యాయాలను ఎలుగెత్తి పత్రికల నాయకులకు తెలిపే అవకాశం ఉంటుందన్నారు. ఆర్థిక రాజకీయ అభివృద్ధికోసం సలహాలు, సూచనలను పత్రిక ద్వారా తెలుస్తుందన్నారు. మండల అధ్యక్షుడు గూళ్ల హరికృష్ణ ముదిరాజ్, నాయకులు మంతటి సలేశ్వరం, నర్సింహాగౌడ్, సహదేవుడు, సైదులు, పర్వతాలు, బాబు, యాదయ్య పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

● ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి

గుట్టలపల్లిలో ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

తాడూరు, ఫిబ్రవరి 18: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇల్లు లేని అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని గుట్టలపల్లిలో లబ్ధిదారుడికి మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేసి మాట్లాడారు.. రానున్న రోజుల్లో ఇల్లు లేని ప్రతి కుటుంబానికి అండగా నిలిచి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించే విధంగా ముందుకెళ్తామన్నారు. అనంతరం తాడూరు మండలంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐమాక్స్ విద్యుత్ లైట్లను ప్రారంభించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు వల్లపురెడ్డి, చిన్న పుల్లారెడ్డి, మల్లయ్య, చంటి, నరేందర్ రెడ్డి, కొత్తపల్లి వెంకటయ్య, వినోద్‌కుమార్, మల్లేశ్, ఆయా గ్రామాల నాయకులు, పాల్గొన్నారు.

పాఠశాలలో ప్రశాంత వాతావరణాన్ని కల్పించాలి

అచ్చంపేట రూరల్, ఫిబ్రవరి 18: ప్రశాంతతకు నిలయంగా ఉన్న పాఠశాలలో గందరగోళం నెలకొన్నదని విద్యాశాఖ ఉన్నతాధికారులు ప్రశాంత వాతావరణానికి చర్యలు తీసుకోవాలని పాఠశాల ఉపాధ్యాయ బృందం విన్నవించిన ఘటన అచ్చంపేటలో చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళితే.. పట్టణంలోని సాయినగర్ జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో గత వారం రోజుల క్రితం జీహెచ్ఎం, ఓ సీనియర్ ఉపాధ్యాయుల మధ్యలో విధి నిర్వహణలో భాగంగా మాటమాట పెరిగి పోలీస్‌స్టేషన్ లో ఇరువురు కేసులకు ఫిర్యాదు చేసుకునే వరకు వెళ్లడంతో సామాజిక మాధ్యమాల్లో పలు విధాలుగా చర్యలు జరుగుతున్న తరుణంలో అటు విద్యార్థుల్లో ఇటు 25 మంది వరకు ఉపాధ్యాయ బృందం మధ్య ప్రశాంత వాతావరణం మంగళవారం సాయంత్రం ఉపాధ్యాయ బృందం విలేకర్ల సమావేశంలో వాపోయారు. ఇరువురు సమస్యను విద్యాశాఖ ఉన్నతాధికారులు కమిటీని నియమించి పూర్వపరాలను పరిష్కరించి ముగింపు పలకాలని జీహెచ్ఎం, ఉపాధ్యాయులు ఇరువురు తమ బృందంలో సభ్యులని పదోతరగతి పరీక్షలు ఇతర విద్యార్థుల చదువులను దృష్టిలో పెట్టుకొని వారు పెద్ద మనస్సుతో ఆలోచించాలన్నారు. సున్నితమైన సమస్యతో తాము అందరం పూర్తి స్థాయిలో పాఠాలు బోధించేందుకు ఏకగ్రత చూపడం లేదని వారు పేర్కొన్నారు. సమావేశంలో 25మంది ఉపాధ్యాయుల బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సమాజానికనుగుణంగా శాస్త్ర సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న షర్ఫుద్దీన్

తాడూరు, ఫిబ్రవరి 18: ప్రస్తుత సమాజంలో కొనసాగుతున్న మార్పులకను గుణంగా విద్యార్థులందరూ తప్పనిసరిగా ఆధునిక సాంకేతికత పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ముందుకెళ్లాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి షర్ఫుద్దీన్ అన్నారు. మంగళూరం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని మేడిపల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. జిల్లా స్థాయిలో ఎంపికైన ముగ్గురు విద్యార్థినులకు రాష్ట్ర స్థాయిలో ఆన్‌లైన్ పరీక్ష నిర్వహించగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో వార్షిక పరీక్షలు సమీపిస్తున్న వేళ ప్రత్యేక శ్రద్ధ వహించి మంచి ఫలితాలు సాధించే దిశగా ముందుకెళ్లాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో జీహెచ్ఎం త్యాగరాజుగౌడ్, ఎఫ్‌టీఎఫ్‌టీ జిల్లా అధ్యక్షుడు నాగరాజు, కృష్ణారెడ్డి, చైతన్య, బాలయ్య, రమేష్, శివకుమార్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలంలో మహాశివరాత్రికి సర్వం సిద్ధం

మహా శివరాత్రికి సిద్ధమైన శ్రీశైల క్షేత్రం

శ్రీశైలం, ఫిబ్రవరి 18: మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు శ్రీశైల మహా క్షేత్రంలో సర్వం సిద్ధం చేశామని ఈవో శ్రీనివాసరావు చెప్పారు. దేవస్థాన ప్రధాన విభాగాధిపతులు, ఇంజినీరింగ్ అధికారుల నేతృత్వంలో నేటి నుంచి మార్చి 1వ తేదీ వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు పక్కా ప్రణాళికతో మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. అదేవిధంగా మండల దీక్షలు చేసుకుని స్వామిఅమ్మవార్ల దర్శనానంతరం జ్యోతిర్ముడి సమర్పణ తరువాత మాల విరమణ చేసి దీక్షా వస్త్రాలను పరిసరాల్లో పారవేయకూడదని శివస్వాములను కోరారు. 19 నుంచి 23 వరకు మాత్రమే జ్యోతిర్ముడి కలిగిన శివ స్వాములకు నిర్ణీత సమయంలో ఐదు స్లాట్‌ల ఉచిత స్పర్శ దర్శనం కల్పించినట్లు చెప్పారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 20 నుంచి 30 శాతం మంది భక్తులు క్షేత్రానికి చేరుకునే అవకాశం ఉందన్నారు. సీసీ కెమెరాలతో కమాండ్ కంట్రోల్ రూం ద్వారా ఎస్పీ, కలెక్టర్ ఆధ్వర్యంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పర్యవేక్షించనున్నట్లు పేర్కొన్నారు.

క్రీడల్లో పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రతిభ

బిజినేపల్లి, ఫిబ్రవరి 18: సిద్ధిపేట జిల్లాలో ఈ నెల 13నుంచి 15వరకు నిర్వహించిన అంతర్ పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థులకు ఆటలు, సాహిత్య పోటీల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ కళాశాల నుంచి 30మంది విద్యార్థులు పాల్గొన్నారు. టేబుల్ టెన్నిస్, వ్యాసరచన పోటీల్లో మొదటి బహుమతి, వాలీబాల్ బాలుర సెటిల్ బాట్మింటల్, లాంగ్‌జంప్‌లలో రెండవ బహుమతి సాధించారు. అదేవిధంగా వందమీటర్ల పరుగుపందెంలో మూడవ బహుమతిని సాధించినట్లు తెలిపారు. క్రీడల్లో గెలుపొందిన వారికి ఏడీఆర్ సుధాకర్, వైస్ ప్రిన్సిపాల్ కల్యాణి అభినందించారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..

కోడేరులో ఉపాధ్యాయులుగా విద్యార్థులు

కోడేరు, ఫిబ్రవరి 18 : మండలంలోని రాజాపుల్ జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తోటి విద్యార్థులకు బోధించారు. అనంతరం విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఎంఈవో భాస్కర్ శర్మ, ఉపాధ్యాయులు ప్రభాకర్, ఆంజనేయులు, గట్టయ్య, శ్రీశైలం, మల్లికార్జున్, శ్రీలత, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

తాడూరులో..

ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు

తాడూరు, ఫిబ్రవరి 18: మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల వసతి గృహంలో మంగళవారం విద్యార్థులు స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈమేరకు.. వారు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు పండ్ల పంపిణీ

ఉప్పునుంతల, ఫిబ్రవరి 18: మండలంలోని వెల్టూర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. జిల్లాకబడ్డీ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేశ్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు మంగళవారం గ్రామపంచాయతీ సిబ్బందికి పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో లాలు గౌడ్, సైదులు గౌడ్, నాగార్జున, బాలస్వామి, నిరంజన్, ఖాదర్, కార్యదర్శి ఉమాశంకర్, ఫీల్డ్‌అసిస్టెంట్ దేవేందర్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

వెల్దండ, ఫిబ్రవరి 18: మండల పరిధిలోని లింగాల్ డెప్పలికి చెందిన మహ్మద్ షబ్బీర్ సోమవారం మృతి చెందాడు. దీంతో మృతుడి కుటుంబాన్ని గ్రామ బీఆర్ఎస్ యువ నాయకుడు బాధగోని అల్లాజీగౌడ్ సమక్షంలో రూ.5వేలు నగదు మాజీ సర్పంచ్ సోమయ్యతో కలిసి మృతుడి భార్య ఖాతిజాబేగానికి అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మల్లయ్య, జావేద్, అల్లాజీ, యాసిన్, రఫి, షరీఫ్, రమేశ్, దేవయ్య, నందయ్య, రవియాదవ్, నిరంజన్‌గౌడ్, నారాయ్యగౌడ్ ఉన్నారు.

ట్రాన్స్‌పోర్ట్ అధికారికి డాక్టరేట్

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి18: జిల్లా డీటీవో చిన్న బాలు నాయక్‌కు ఉస్మానియా యూన